మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

మహదేవపూర్ : మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

మహదేవపూర్, జూలై 19 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కాటా రం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ప్రిన్సిపాళ్లు జన్ను విజయ్ కుమా ర్, నర్సయ్య, ఎస్సై పవన్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, సదాశివ్‌చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి: డీఎస్పీ రవీందర్

ములుగురూరల్ : మత్తు పదార్థాలకు దూ రంగా ఉండాలని డీఎస్పీ రవీందర్ సూ చించారు. శుక్రవారం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై సీహెచ్ వెంక టేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మత్తు పదార్థా లపై అవగాహన సదస్సును నిర్వహిం చగా, డీఎస్పీ పాల్గొని విద్యార్థులకు అవ గాహన కల్పించారు. మత్తుపదార్థాల వాడ కంతో కలిగే అనర్థాలను వివరించారు. గ్రామాల్లో గుట్కాలు, మత్తు పదార్థాలు విక్రయించే దుకాణాదారుల వివరాలను 100కు, లేదా ములుగు ఎస్సై 87126 70081, సీఐ 87126701 11, డీఎస్పీ 8712670103 ఫోన్ నంబర్లకు అందిం చాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ భూక్యా వెంకన్న, అధ్యాపకులు, సీఐ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే చేపట్టాలి

భూపాలపల్లి రూరల్/ గణపురం, జూలై 19 : సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం చేపట్టా లని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలం మో రంచపల్లి లో ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి ఆధ్వర్యంలో డ్రైడే, వైద్య శిబిరం, గణ పురం మండలం నగరంపల్లిలో చెల్వూరు పీహెచ్‌సీ వైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయగా డీఎంహె చ్‌వో పరిశీలించారు. మోరంచపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహించిన 38 మందికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉంటే ఈగలు, దోమలు పెరిగి వ్యాధుల బారిన పడుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ శుక్రవారం పారిశుధ్య పను లకు సమయాన్ని కేటాయించాలని సూ చించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వరదముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి

అడిషనల్ కలెక్టర్ శ్రీజ

అధికారులకు సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

వాజేడు, జూలై19 : గోదావరి వరద ముంపునకు గూరయ్యే గ్రామాల ప్రజ లను అప్రమత్తం చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ సూచించారు. మండలంలోని ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంత గ్రామమైన టేకులగూడెం గ్రామ శివారులో వరద ముంపునకు గూరయ్యే లోలెవల్ కాజ్ వేను శుక్రవారం సందర్శించిన అడిషనల్ కలెక్టర్ అధికారులకు సూచనలను చేశారు. అనంతరం వరదముంపునకు గూరయ్యే గుమ్మడిదొడ్డి, బొమ్మనపల్లి తదితర గ్రా మాలను సందర్శించి, అక్కడ వరదల సమయంలో అందుబాటులో ఉండే బాప్పర్ స్టాక్‌ను పరిశీలించారు. అనం తరం వాజేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి వైద్యులతో మాట్లాడారు. సీజ నల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తూ అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని సూచించారు. రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించి, వైద్యాధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రత్యేకాధికారి సర్దార్‌సింగ్, ఎంపీ డీవో విజయ, తహసీల్దార్ శ్రీనివాస్, నయాబ్ తహసీల్దార్ రహూల్ చంద్రవర్మ, గిర్దావరి కుమారస్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

మల్హర్, జూలై 19 : ఉపాధ్యాయులు అంకితభావంతో పాఠాలు బోధిస్తే విద్యా ర్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని డీఈవో రాజేందర్ అన్నారు. మండలం లోని రుద్రారం జడ్పీహెచ్ఎస్, చిగురుపల్లి పీఎస్, మల్లారం కస్తూర్బా పాఠశాలను శుక్రవారం డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజ న పథకం అమలు, విద్యార్థుల హాజరు శాతం, టెన్త్ విద్యార్థులు అభ్యసన సామ ర్థ్యం తెలుసుకున్నారు. అనంతరం విద్యా ర్థులతో ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాని లేకుంటే చర్య లు తప్పవని హెచ్చరించారు. జిల్లా సెక్టో రియల్ ఆఫీసర్ లక్ష్మణ్ ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

మహదేవపూర్, జూలై 19 : సీసీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవాలని మండల కేంద్రంలోని దుకాణ యజమానులకు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో దుకా ణాదారులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అందరూ తమ షాపుల ముందు, సంస్థలు, రోడ్ల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా దొంగతనాలు నివారించవచ్చు న్నారు. సీసీ కెమెరాలు పెట్టించడమే కాకుండా వాటి పనితీరు, నిర్వహణను చూసుకోవాలని సూచించారు. సమావే శంలో ఎస్సై పవన్‌కుమార్, దుకాణాల నిర్వాహకులు, పోలీసులు పాల్గొన్నారు.

కాటారం : పోతుల్వాయి వద్ద రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న బొర్రవాగు

మహ ముత్తారం: జీపీ ట్రాక్టర్లకు హెచ్చరిక బోర్డులు

మహదేవపూర్: నీట మునిగిన పంటపొలాలు

దంచికొట్టిన వాన

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- నీట మునిగిన పంటలు
- ఉప్పొంగిన వాగులు.. నిలిచిన రాకపోకలు

కాటారం/ కాళేశ్వరం/ మహదేవపూర్/ మహాము త్తారం/ కృష్ణకాలనీ, జూలై 19 : ములుగు, జయశం కర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. గురు వారం రాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఏకధాటిగా కురిసిన వానతో లోతట్టు ప్రాంతాలు జల మయమయ్యాయి. వరద నీరు పంట చేలల్లోకి చేరి నీటమునింది. వాగులు ఉపొంగడంతో పలు గ్రామా లకు రాకపోకలు నిలిచి పోయాయి. చెరువులు, కుంట లు నిండుకుండలా కళకళలాడుతున్నాయి. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడడంతో కరెంటు సరఫ రాలో అంతరా యమేర్పడింది. కాటారం మండలం శంకరంపల్లి గ్రామ పంచాయతీ పరిధి బుడగ జంగాల కాలనీలో ఇండ్లలోకి వరద నీరు చేరడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. శంకరాంపల్లి, గుండ్రాత్‌పల్లి, దామెర కుంట, బొప్పారం గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. గోపాల్‌పూర్ వద్ద వాగు, దామెరకుంట, మల్లారం, గంగపురి, గుండ్రాత్‌పల్లిలో పెద్దవాగు ఉప్పొంగాయి. గంగారం అలుగువాగు, పోతుల్‌వాయి బొర్రవాగు, ఒడిపిలవంచ బండల వాగు, మల్లారం అలుగువాగు భారీ వర్షానికి పొంగి పొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దామెరకుంట-గుండ్రాత్‌పల్లి మధ్యలోని అలుగు వాగులో బొలెరో వాహనం కొట్టుకు పోయింది. గమనించిన గ్రామస్తులు డ్రైవర్‌ను రక్షించారు. వాగుల వద్ద ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఆర్ఐ వెంకన్న, ఎంపీవో ఉపేంద్రయ్య పరిస్థి తిని సమీక్షించి ప్రవాహం ఉన్నప్పుడు ఎవరూ దాట కుండా సిబ్బందిని నియమించారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరం, అన్నారం గ్రామాల్లో గంప గౌర య్య, మాదరి నర్సమ్మ ఇంటి గోడలు కూలడంతో ఎస్సై చక్రపాణి పరిశీలించారు. వర్షాలు భారీగా పడ నుండడంతో పునరావాస కేంద్రానికి వెళ్లాలని బాధితు లకు సూచించారు. మహాముత్తారం మండలం కాటా రం-మేడారం ప్రధాన రహదారిలోని పెగడపల్లి - కేశ వపూర్ మధ్యలో ఉన్న పెద్ద వాగు లో లెవెల్ బ్రిడ్జి ఉధృతంగా ప్రవహిస్తున్నది. మహదేవపూర్ మండల కేంద్రంలోని కొత్త చెరువు, ఎర్ర చెరువు, అడపకుంట, మందిర చెరువులు జలకళను సంతరించుకున్నాయి. మండలకేంద్రంతో పాటు బ్రాహ్మణపల్లి, సూరారం, అంబట్‌పల్లి, పెద్దంపేట, బొమ్మాపూర్, బెగ్లూర్ గ్రామాల్లో పత్తి చేన్లు, పొలాలు, నారు మడులు నీటి మునిగాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో శుక్రవారం మధ్యాహ్నం దంచికొట్టింది. వరద నీరు రోడ్లపై చేరడంతో జలమయమయ్యాయి. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

వెంకటాపురం(నూగూరు) : పాలెంవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో దిగువకు పారుతున్న నీరు

పాలెంవాగు ప్రాజెక్టుకు జలకళ

వెంకటాపురం(నూగూరు) : మండలంలోని మల్ల పురం గ్రామ సమీపంలోని పాలెంవాగు ప్రాజెక్టుకు జలకళను సంతరించుకుంది. నాలుగు రోజులుగా కు రుస్తున్న భారీ వర్షాలకు తోడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కు రుస్తున్న వర్షాలకు వరద నీరు ప్రాజెక్టుకు చేరుకుంటు న్నది. ప్రాజెక్టు సామర్థ్యానికి మించి వరద వస్తుండ డంతో అధికారులు నాలుగు గేట్ల నుంచి నీటిని విడు దల చేస్తున్నారు.

మహదేవపూర్ : ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దంపేట వాగు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

భూపాలపల్లి రూరల్, జూలై 19: జిల్లాలో విస్త రంగా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాల కలెక్టర్ రాహుల్ శర్మ తెలి పారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవుతున్నందున విధులు నిర్వర్తించే కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. శిథిల ఇండ్లలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. చెరువులు, కుంటలను నిరం తరం పర్యవేక్షించాలని, నీటి మట్టాన్ని ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ రక్షణ చర్యలు చేపట్టాలని ఇరి గేషన్ అధికారులను ఆదేశించారు. గర్భిణులను ముందస్తు జాగ్రత్తగా దవాఖానలకు తరలించాల న్నారు. ఇప్పటి వరకు హై రిస్క్ ఉన్న 11 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించామన్నారు. ప్రజలు వైద్య సేవలకు 7893323750 నంబ ర్‌ను సంప్రదించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పో లీసు సహకారం తీసుకోవాలని, గత సంవత్స రం వరదలు సంభవించినప్పుడు పోలీస్ సిబ్బం ది కీలక పాత్ర పోషించారన్నారు. ప్రత్యేకంగా జిల్లాలో ఒక వాటర్ బోటు, 10 మంది శిక్షణ పొందిన పోలీసులతో డిస్ట్రిక్ట్ రిజర్వుడ్ ఫోర్స్ టీం ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర సేవలకు 100 నంబర్‌కు కాల్ చేయాలని ఎస్పీ తెలిపారు.

అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అధికారులు సత్వరమే స్పందించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అవాంఛనీయ సంఘట నలు జరిగితే చట్ట ప్రకారం పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి బాధితులకు అండగా ఉండాలన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని, చార్జిషీట్ ఫైల్ చేసి బాధి తులకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, డీఎస్పీలు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అంబాల చంద్రమౌళి, రాసపల్లి భద్రయ్య, బోడ రాజు, గుగులోత్ సంతోష్ నాయక్, భీముని సారయ్య, సూర్యదేవర వనిత, కనకాల రజిత, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

వరదలతో అప్రమత్తంగా ఉండాలి

- ఐదు మండలాల్లో 135 పునరావాస కేంద్రాలు
- 80 ముంపు ప్రాంతాల గుర్తింపు
- దొడ్ల, ఎలిశెట్టిపల్లి వాగుల వద్ద బోట్ల ఏర్పాటు
- ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

ఏటూరునాగారం: దొడ్ల బ్రిడ్జి వద్ద అధికారు లతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్

ఏటూరునాగారం, జూలై 19 : గోదావరి వరద క్రమంగా పెరుగుతున్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టీఎస్ దివాకర సూచించారు. మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్, గోదావరి కర కట్ట, దొడ్ల వాగును ఆయన పరిశీలించారు. కరకట్ట దెబ్బతినకుండా చర్యలు చేపడుతు న్నట్లు వివరించారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని, తహ సీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యద ర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఐదు మండలాల్లో 80 ముంపు ప్రాంతాలను గుర్తిం చామని, చెరువులు, వాగుల వద్ద ఉన్న సు మారు వెయ్యి నుంచి 2వేల మందిని పునర వాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వరద ముంపునకు గుర పుతున్న వాజేడు, వెంకటాపురం, ఏటూరునా గారం, కన్నాయిగూడెం, మండలాల్లో 135 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నా రు. సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో రెండు బోట్లను లక్నవరం నుంచి సమకూర్చుతు న్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఎన్‌డీఆర్ఎఫ్ టీంతో పాటు నాలుగు బోట్లు అందుబాటు లో ఉన్నట్లు చెప్పారు. గోదావరి పరివాహక ప్రాంతంలో నూతన పరిజ్ఞానంతో కరకట్ట నిర్మాణం చేపడుతున్నామని, ప్రస్తుతం వర దలు బాగా వస్తున్నాయని, కరకట్ట పనులు ప్రారంభించడానికి కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రజలకు నెలకు సరిపడే నిత్యావసర వస్తువులు సిద్ధం చేశామన్నారు. వాగులు, రహదారుల వద్ద బారీ కేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవల కోసం ప్రజ లు తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచిం చారు. దొడ్ల వాగు వద్ద రెండు బోట్లు, ఒక హోంగార్డును నియమిస్తున్నట్లు తెలిపారు. తక్షణ సహాయం కోసం ఐటీడీఏలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, 630984 2395, 08717-293246 నంబర్లకు సంప్రదించా లన్నారు. ఆయన వెట నీటిపారుదల శాఖ ఈఈ జగదీశ్వర్, గిరిజన సంక్షేమశాఖ ఈఈ వీరభద్రం, తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎస్సై తాజుద్దీన్, ఎంపీ వో కుమార్, కార్యదర్శులు, కాంట్రాక్టర్ ఉన్నారు.

మహదేవపూర్: పెద్దంపేట వాగును పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

మహదేవపూర్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ పర్యటన

మహదేవపూర్: మండలంలో కలెక్టర్ రాహుల్‌శర్మ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల కేంద్రంలోని మందిరం చెరువును పరిశీలించారు. వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో చెరువు కట్ట వద్ద ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలన్నారు. అలాగే పెద్దంపేట వాగును పరిశీలించి వరద ఉధృతిని అధికారులను అడిగి తెలుసుకు న్నారు. బొమ్మాపూర్ ఎస్సీ కాలనీ కల్వర్టులో పైప్ లైన్ సరిగా లేక వరద ఇండ్లలోకి వస్తుం దని కాలనీ వాసులు కలెక్టర్‌కు వివరించారు. దానిని పరిశీలించి త్వరగా మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి విద్యా ర్థులతో మాట్లాడారు. ఆయన వెంట డీల్ పీవో వీరభద్రం, తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డీటీ కృష్ణ, పలు శాఖల అధికారులు ఉన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ప్రాణాధారం

మొక్కను నాటుతున్న డీఎస్పీ సంపత్ రావు

చిట్యాల, జూలై 19 : మానవ జాతి మనుగడకు మొక్కలే ప్రాణాధారమని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి డీఎస్పీ హాజరై మొక్కలు నాటారు. దీనికి ముందు మండలకేంద్రం నుంచి పాఠశాల వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి మొక్కలపైన అవగాహన కల్పించారు. ఎంపీడీవో జయశ్రీ, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, ఎండీ షాఖాన్, ఏఎస్సై సమ్మిరెడ్డి, హెచ్ఎం శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు నీలిమారెడ్డి, సరళ, ఫారెస్ట్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ సాయం

ములుగురూరల్, జూలై 19: మండలంలోని కన్నాయిగూడెం, శ్రీనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు శుక్ర వారం పర్యటించారు. కన్నాయిగూడెంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకల కుమార్ తల్లి సమ్మక్క, శ్రీనగర్‌తో మాజీ సర్పంచ్ రాములునాయక్ తండ్రి కొన్ని రోజుల క్రితం మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేసి, వారిని ఓర్చా రు. నాయకులు ప్రదీప్‌రావు, గోవింద్‌నాయక్, శ్రీనివాస్, అశోక్, భూక్యా జంపన్న, గడ్డమీది భాస్కర్, మాసిపెద్ది సత్యనారాయణ, బానోత్ రవీందర్, స్వామిరావు, భూక్యా అమర్‌సింగ్, బీ ఓదేలు, శంకర్, మహేశ్, నాజార్‌ఖాన్, వావిలాల భిక్షపతి, సురేశ్, రవి, దేవేందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గౌరారం వాగు పరిశీలన

మంగపేట, జూలై 19 : మండలంలోని మారుమూల అటవీ ప్రాంతం లోని కొత్తూరుమొట్లగూడెం పంచాయతీ పరిధి బొమ్మాయి గూడెం సమీ పంలో ప్రవహిస్తున్న గౌరారం వాగును శుక్రవారం మండల ప్రత్యేకాధికారి తుల రవి పరిశీలించారు. వరద పెరిగే అవకాశాముున్న నేపథ్యంలో పరిసర గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

భూపాలపల్లి జిల్లాలో 69.6 మి.మీ వర్షపాతం

భూపాలపల్లి రూరల్, జూలై 19 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్ర వారం ఉదయం 8:30 గంటల వరకు 69.6 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహా దేవపూర్ మండలంలో 94.8 మిల్లీ మీటర్లు, మహాముత్తారం 106.8 మి. మీ, పలిమెల 44.6 మి.మీ, కాటారం 141.8 మి.మీ, మల్హర్‌రావు 88.8 మి.మీ, టేకుమట్ల 45.4 మి.మీ, మొగుళ్లపల్లి 56.6 మి.మీ, చిట్యాల 54.6 మి.మీ, రేగొండ 36.4 మి.మీ, గణపురం 40.6మి.మీ, భూపాలపల్లి మండ లంలో 55.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు వివరించారు.

ఎలిశెట్టిపల్లి, దొడ్ల వాగుల వద్ద బోట్లు ఏర్పాటు

ఏటూరునాగారం, జూలై 19 : మండ లంలో ఎలిశెట్టిపల్లి వాగు, దొడ్ల వాగు వద్ద అధికారులు శుక్రవారం సా యంత్రం బోట్లు ఏర్పాటు చేశారు. బానాజీబంధం-ఎలిశెట్టిపల్లి మధ్య లోని వాగు ఉధృతంగా ప్రవహిస్తుం డడంతో రాకపోకలు నిలిచిపోయా యి. దీంతో వాగు వద్ద బోటు ఏర్పా టు చేసినట్లు అధికారులు వెల్లడిం చారు. దొడ్ల వాగు వద్ద కూడా బోటు ఏర్పాటు చేశారు. దీంతో కొండాయి, మల్యాల గ్రామాల ప్రజలకు రాకపో కలు కొనసాగనున్నాయి. మండల ప్రత్యేకాధికారి రాంపతి, తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీవో కుమార్ ఎలిశెట్టి పల్లి సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాల యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. వరదల పట్ల తీసుకో వాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

గణపురం, జూలై 19: మండలం లోని చెల్వూర్ జీపీ పరిధిలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామం లో పేకాడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వెళ్లినట్లు చెప్పారు. పేకాడుతున్న పిట్టల సతీశ్, కే రఘు, బత్తిని రాములు, చిదిరపు భిక్షపతి, రేపాల రఘు, సీత మధు కర్, కూకట్ల నరేందర్, గునిగంటి రాజును అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.5,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉధృతంగా దుంకుతున్న బొగత

వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగర బొగత జలపాతం ఉధృతంగా దుంకు తోంది. దీంతో శుక్రవారం పెద్ద ఎత్తున పర్యాటకులు జలపా తాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. - వాజేడు

కరెంటు కోతలతో నిలిచిన బ్యాంక్ సేవలు

పడిగాపులు కాసిన రైతులు

కరెంటులేక సెల్‌ఫోన్ చూస్తున్న బ్యాంక్ సిబ్బంది

కన్నాయిగూడెం, జూలై 19 : విద్యుత్ కోతలతో పంజాబ్ నేష నల్ బ్యాంక్ సేవలు శుక్రవారం రెండు గంటలు నిలిచిపోయా యి. మండలానికి చెందిన పీఎ న్‌బీ బ్యాంక్‌ను ఏటూర్‌నాగారం రామన్నగూడెం రోడ్‌లో ఏర్పా టు చేశారు. శుక్రవారం రైతులు రుణమాఫీ జరిగిందని క్రాప్‌లో న్లను రెన్యూవల్ చేసుకునేందుకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలోని బ్యాంక్‌కు చేరుకున్నారు. బ్యాంక్ వద్ద కరెంటు లేకపోవడంతో రైతులు పడి గాపులు కాస్తూ ఇబ్బందులు పడ్డారు. బ్యాటరీలతో సేవలు అందిస్తుండగా చార్జింగ్ అయిపోయి సేవలు నిలిచిపోయాయి. దీంతో చేసేది ఏమీలేక కరెంటు వచ్చేదాక రైతులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. 4:30 గంటలకు కరెంటురావడంతో బ్యాంక్ సిబ్బంది 5 గంటల తర్వాత కూడా నగదు ఇచ్చారు. బ్యాంక్ మేనేజర్ వీరెందర్‌ను వివరణ కోరగా కరెంటు లేకపోవ డంతో బ్యాంకు సేవలు నిలిచిపోయాయన్నారు. కరెంటు వచ్చిన వెంటనే రైతుల అవసరం మేరకు సేవలందించాలమని తెలిపారు.

సదరమ్ క్యాంపు షెడ్యూల్ విడుదల

ములుగురూరల్, జూలై 19 : దివ్యాంగుల కోసం సదరం క్యాంపులను నిర్వహించేందుకు నాలుగు నెలల షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ములుగు జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం ధ్రువీకరణ పత్రం పొందాలనుకునే వారు, రెన్యువల్ చేసుకోవాల్సిన వారు ఆధార్ కార్డ్ తీసుకొని మీ సేవ కేంద్రంలో రూ. 35 చెల్లించి స్లాట్ బుక్ చేసుకొని వారిచ్చిన రసీదును, సంబంధిత వైద్య పరీక్షల రిపోర్టును తీసుకొని నిర్దేశించిన తేదీలో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ దవాఖానలో హాజరు కావాలన్నారు. వైద్య నిపుణుల ద్వారా అంతిమ పరీక్షలను నిర్వహించి అర్హులైన వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు వివరించారు. ఈ నెల 23, 30వ తేదీ, ఆగస్టులో 6, 13, 20, 27, సెప్టెంబర్‌లో 3, 10, 17, 24, అక్టోబర్‌లో 1, 8 తేదీల్లో సదరం క్యాంపును నిర్వహించనున్నట్లు తెలిపారు.

కేజీబీవీ పాఠశాల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

మహదేవపూర్, జూలై 19 : మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 140 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ కనీస మౌలిక సదు పాయాలు లేవన్నారు. వాష్ రూమ్స్ సరిపడా లేక పోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

రైతుల కండ్లల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విజయోత్సవ ర్యాలీ తీసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, నాయకులు

కృష్ణకాలనీ, జూలై 19 : రైతుల కండ్లల్లో ఆనం దం చూడ